# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పంటలు సాగు చేసే భూములకే రైతు భరోసా.**
**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ.**
**గుంతపల్లి గ్రామసభకు హాజరైన కలెక్టర్.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం, గుంతపల్లి లో జరిగిన గ్రామసభ కు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్లు మంజూరు కాలేదని, రేషన్ కార్డు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకొని వారు మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అంశమ పథకాలు అందించడం కోసం 15 రోజులుగా అధికారులు జరిపారని సర్వేలో అధికారుల సేకరించిన వివరాలను గ్రామసభలు చర్చించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరం ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా కింద ప్రతి పంట ప్రభుత్వ ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రెండు పంటలకు 12 వేల రూపాయలు




ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటలు సాగుచేసిన భూములకే రైతు భరోసా అందుతుందన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు, బీడు భూములకు రైతు భరోసా ఇవ్వమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తాసిల్దార్ ఎంపీడీవో, అధికారులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలు అప్పుడు జరిగితే ఒప్పు ఇప్పుడు జరిగితే తప్పా?

## అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో**
గతంలో ఎప్పుడూ లేనంత విచ్చలవిడిగా సంక్రాంతి పురస్కరించుకుని అనపర్తి నియోజకవర్గంతో పాటు జిల్లాలో కోడిపందాలు, పేకాట, గుండాట, స్కిల్ గేమ్స్ మెయిన్ రోడ్ల పక్కన నిర్వహించడం పట్ల ఆ అంశం నేటికీ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరికలు బే ఖాతరు.ఎక్కడ ముట్టవలసిన సొమ్ము అక్కడ ముట్టడంతో చర్యలు తీసుకోవాల్సిన వారే మిన్నకుండి పోయారని సంబంధిత అధికారులపై నేటికీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్రాంతిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సంసారం, మిగిలిన రోజుల్లో చేస్తే వ్యభిచారమా? అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు లంచాలుగా చేతులు మారాయని దీంతో చర్యలు తీసుకోకుండా సంక్రాంతి ముందు నామ్ కే వాస్తే కింద హెచ్చరికలు జారీ చేసి తమ పని అయిపోయింది మీ పని (సొమ్ములు అప్ప చెప్పడం) అయి పోయింది కనుక మీ ఇష్టం వచ్చిన రీతిలో మూడు రోజులు కానిచ్చుకోండి అనే విధంగా సంబంధిత అధికారులు వ్యవహరించారనే ఆరోపణలు నేటికీ వినిపించడం విశేషం.కోళ్ళుకాళ్ళకు కత్తులు కట్టి పందెం నిర్వహించడం నేరమని



న్యాయస్థానం హెచ్చరించినప్పటికీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అభినందనీయమని వ్యంగ్యంగా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ఆనాడు తప్పు కానిది సంక్రాంతి తర్వాత అవే కార్యక్ర మాలు నిర్వహిస్తే తప్పేంటి అని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు.ఏది న్యాయమో సంబంధింత అధికారులే సమాధానం చెప్పాలని మరి కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ కాసుల కోసం కక్కుర్తి పడి ఇటువంటి వాటికి సహకరించడం ఎంత వరకు సమంజసమని పలువురు పేర్కొనడం గమనార్హం.

# నాణ్యమైన వైద్యమందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి





**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో** నేటి సమాజంలో వైద్యం, విద్య ఆర్థికంగా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య ప్రజానీకానికి చౌక,నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి ఏరియా ఆసుపత్రి లో నూతనంగా ఏర్పాటు చేసిన 300 ఎంఎ డిజిటల్ ఎక్స్ రే ప్లాంట్, మూడు కంప్యూటర్లు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి అనేది నేడు నిత్యవసర సరుకులా తయారైందని అన్నారు.అనంతరం అనపర్తి ఏరియా ఆస్పత్రి డెవలప్మెంట్ సొసైటీ సభ్యులుగా నియమితులైన మేడపాటి సత్యనారాయణ రెడ్డిని ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, పలువురు వైద్యులు, సిబ్బంది, ఎన్డీఏ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రసబసగా మారిన గ్రామసభ




**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట్... మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది.. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ గృహాలు రాకపోవడంతో పలువురు తమకు ఎందుకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాలేవని అధికారులను నిలదీశారు.. పేట తాసిల్దార్ గ్రేసి బాయ్ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని.. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్ పేట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు.. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని నరసింహ చారి నాయకులు ఆర్ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్.గంగారెడ్డి.. బాను..విఠల్ రెడ్డి. . నరసింహ చారి హరికిషన్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

# త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇవోఆర్డి ఆదేశం



**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా** గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్నటువంటి ఎస్డబ్ల్యూపిసి షెడ్లు వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం ఇఓపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి పెదపూడి మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ పంచాయతీలు సంబంధించి పంచాయతీలకు డిజిటలైజేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని, పంచాయతీలకు సంబంధించి ఎల్ఈడి, సీసీ చార్జీలు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. జిపిడిపికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయడానికి గ్రామ సభలు ఈనెల 28 లోపు అన్ని పంచాయితీలు నిర్వహించాలని,అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న అన్ని సర్వేలు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశించారు.

# పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వారికీ 14 రోజుల రిమాండ్

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 24 తెలుగు వెలుగు** :తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కల్గించిన వారికీ 14 రోజుల రిమాండ్ విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.తేదీ 23.01.2025 నాడు మధ్యాహ్నం 2 గంటలకు విలమూన్ గ్రౌండ్ లో మొదటి గ్రూప్-%×% లో 1. విన్ను, 2. బి శ్రీకాంత్, 3. బి. టిల్లు అలియాస్ శ్రీధర్ , 4. శ్రీకాంత్, 5. మల్లు, 6. కార్తీక్, 7. మనీ, 8. వంశీ, 9. మధు, ఇంకొంతమంది, రెండవ గ్రూప్-%××% లో 1. శివప్రసాద్ , 2. కిరణ్, 3. శివప్రసాద్ నివాసం కందనెల్లి, 4. నిఖిల్, 5. ప్రమోద్, 6. సోమేశ్, ఇంకొంతమంది పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా చేతులతో కొట్టుకోనుచుండగా, ఇట్టి గొడవ పై డైల్ -100 కాల్ రాగా బ్లూ కొల్ట్ కానిస్టేబుల్స్ సత్తార్ మరియు సాయి రాం లు వెల్లి అట్టి గొడవను ఆపడానికి ప్రయత్నించుచుండగా, ఇంద్రానగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు 1. బాతుల శ్రీకాంత్ తండ్రి బాతుల శ్రీనివాస్, వయస్సు : 27 సంవత్సరాలు , 2. బాతుల టిల్లుఏశ్రీధర్ తండ్రి బతుల శ్రీనివాస్ , వయస్సు:22 %ఎతీం%, నివాసం ఇంద్రనగర్, లు పోలీసులతో దురుసుగా వ్యవహరించి వారి వీధులకు ఆటంకం కలిగించడం జరిగింది. ఇట్టి విషయంలో తాండూరు పోలీస్ స్టేషన్ నందు నిన్న కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ఈరోజు తేదీ 24.01.2025 నాడు ఇట్టి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా వారికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ జైలుకు పంపించడం జరిగింది.ఎవరైనా వ్యక్తులు పోలీస్ విధులకు ఆటంకం కలిగించినట్లు అయితే వారిపై చట్ట రీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపినారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌస్ అరెస్ట్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు ఎప్పటికప్పుడు తన నిరసన వినిపిస్తున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ...నేడు కేపిహెచ్బి డివిజన్లోని ప్రభుత్వ స్థలాలను వేలంపాట వేస్తున్న నేపథ్యంలో ఇవి ప్రజలకు ఉపయోగపడాలని ప్రభుత్వ స్థలాలను అమ్మకాలు పెట్టొద్దని ఆయన నిరసన వ్యక్తం చేశారు.. ఈ నేపథ్యంలోని పోలీసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని ఉదయం 5 గంటల నుండి నుంచి కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హౌస్ అరెస్ట్ చేశారు

# విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 24** నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి భవనంలో పైకప్పు కూలి విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆసుపత్రిలో పరామర్శించి భవనాన్ని సందర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండా,మండల పార్టీ యువత అధ్యక్షులు మచేందర్, బూరుగుపల్లి సత్తి, అంబాదాస్, మచ్చుకూరి అల్లం, లక్ష్మణ్, రామా గౌడ్, దుర్గ గౌడ్, బేతయ్య, సత్తయ్య, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

# పండరీపూర్ దిండి పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపీ మరియు ఖేడ్ ఎమ్మెల్యే



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 24** నారాయణఖేడ్ మండల పరిధిలోని జి .హుక్రాన గ్రామం నుండి శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గారి ఆధ్వర్యంలో పండరీపూర్ పాదయాత్రగా ప్రతి సంవత్సరం వెళ్తారు కావున ఈసారి కూడా ప్రతిసారి లాగే వెళ్తున్న సందర్భంగా ఈరోజు పండరీపూర్ దిండి పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు పండరిపూర్ పాదయాత్రకు వెళ్ళే భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి హరి వర్ధన్ రెడ్డి

## తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రార్ధన ఇస్తుంది బండి రమేష్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి . కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరివర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్ హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసం తో పాటు శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడతాయని అన్నారు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

# ఘనంగా పరిటాల వర్ధంతి




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** పరిటాల రవీంద్ర వ్యక్తి కాదని వ్యవస్థని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని అయిన అభిమానులు కూకట్పల్లి నిజాంపేట్ రోడ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత తాడిత జనుల కోసం పరిటాల రవీంద్ర చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు రవి మరణించి 20 సంవత్సరాలు ఐనా ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మేకల రమేష్, శివ చౌదరి, మధు , నలినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 24**
కంగ్టి మండల కేంద్రములో నా ఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో ఈరోజు కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు రైతులకు ఈ ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు కంగ్టీ మండల గ్రామ రైతులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రచార ఆర్బాటంలో ఆదర్శ నియోజకవర్గమంటూ ఎమ్మెల్యే ఎద్దేవా



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో**
ప్రచార ఆర్బటానికి, పబ్లిసిటీ పిచ్చకు గత ఐదేళ్లలో అనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలిచింది అనడంలో ఎటువంటి సందేహమూ లేదని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఇటువంటి అభివృద్ధి చేయకపోయినా అభివృద్ధి ప్రదాత అంటూ ఆర్చీలు ఏర్పాటు చేసి పేర్లు వేసుకుని ఆనందించడం అప్పటి పాలనలో పరిపాటిగా మారిందని విమర్శించారు. ఇటీవల నిబంధనలకు అనుగుణంగా ఆర్చిలపై పేరులు మార్చడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు.గతంలో ఏర్పాటు చేసిన ముఖ ద్వారాలు, వాటిపై ఏర్పాటు చేసిన పేరులపై ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ శకుని మామ పాత్ర అద్భుతమని ఇచ్చిన సలహాలు,చేసిన పాపాలు మాకు వరాలుగా మారాయని ఈ సందర్భంగా శకుని మామకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అంటూ ఎమ్మెల్యే చతురోక్తులు విసిరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సర్పంచ్ వారా కుమారి, సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి వెంకటరామారెడ్డి,ఓగిరెడ్డి రాధ, షేక్ దరియా, చింతా ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

